క్లుప్తంగా

మల్లికార్జున కల్యాణానికి తరలిరండి


మాట్లాడుతున్న గోపు అయిలయ్యయాదవ్

రామగుండం: ఈ నెల 17, 18వ తేదీల్లో జరిగే శ్రీమల్లికార్జున కల్యాణోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి ఆశీర్వాదాలు స్వీకరించాలని జాతర కార్యనిర్వాహకుడు గోపు అయిలయ్యయాదవ్ కోరారు. ఈ మేరకు ఆదివారం రామగుండంలో విలేకరులతో మాట్లాడారు. యాదవుల ఆరాధ్య దైవమైన కొమురన్న జాతరలో భాగంగా తొలిరోజు వేకువజాము నుంచి దృష్టికుంభం, మైలలు తీయుట, రుద్రాభిషేకం, బియ్యం, సుంకు పెద్దపట్నం, అనంతరం స్వామి కల్యాణ వేడుకల నిర్వహణ ఉటుంది. మరుసటి రోజు వేకువజాము 4గంటలకు అగ్నిగుండ ప్రవేశం అనంతరం జంగమ మహేశ్వరులతో ఒగ్గు కథ ప్రదర్శన ఉంటుందన్నారు. ఈ వేడుకల నిమిత్తం గోదావరిఖని నుంచి ప్రత్యేక ఆర్టీసీ బస్సులు నడిపించేందుకు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో బందారపు బుగ్గరాములుగౌడ్ ఉన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం


పనులను ప్రారంభిస్తున్న ఎంపీటీసీ శరణ్య

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని పెద్దంపేట గ్రామంలో ఆదివారం రాయదండి ఎంపీటీసీ కొలిపాక శరణ్య ఎంపీటీసీ నిధులతో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. గ్రామంలోని మల్లన్న గుడి నుంచి దారవేణి భీమయ్య ఇంటి వరకు సీసీరోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో కరివేద శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఆముల శ్రీనివాస్, తమ్మనవేణి శ్రీనివాస్ యాదవ్, మల్లయ్య, సతీశ్, సాగర్, నోముల విజేందర్ రెడ్డి పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత


చెక్కు అందజేస్తున్న ఎంపీపీ బాలాజీరావు

సుల్తానాబాద్‌రూరల్: సుల్తానాబాద్ మండలం కనుకుల గ్రామానికి చెందిన గుండేటి రవీందర్, నారాయణపూర్‌కు చెందిన ఎరవెల్లి తిరుపతి ప్రమాదవశాత్తు మృతి చెందాడు. కాగా శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ నుంచి వచ్చిన బీమా చెక్కును ఆదివారం ఎంపీపీ బాలాజీరావు చేతుల మీదుగా బాధిత కుటుంబాలకు అందజేశారు. ఏజీఎం అట్ల సురేశ్, డీఎం సతీశ్, ఎగ్జిక్యూటివ్స్ అనిల్, శివకుమార్, ప్రశాంత్, హరీశ్ ఉన్నారు.

ఆలయ అభివృద్ధికి కమిటీ పాటుపడాలి


లక్ష్మయ్యను సన్మానిస్తున్న ఏఎంసీ మాజీ చైర్మన్ సాయిరి మహేందర్

సుల్తానాబాద్: పట్టణంలోని శాస్త్రినగర్‌లో ఉన్న శ్రీఅభయాంజనేయ స్వామి ఆలయం అభివృద్ధికి కమిటీ సభ్యులు పాటుపడాలని మాజీ ఏఎంసీ చైర్మన్ సాయిరి మహేందర్ అన్నారు. ఆదివారం మున్సిపల్ పరిధిలో ఉన్న శాస్త్రినగర్ ఆలయంలో కాలనీసభ్యులు సమావేశం నిర్వహించి కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలురకాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున మరింత మెరుగుగా కమిటీ సభ్యులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడిగా మారవేణి లక్ష్మయ్య, ఉపాధ్యక్షులుగా కల్వల సాగర్, బసారపు కాంతయ్య, బండ గట్టయ్య, ప్రధాన కార్యదర్శిగా వెంగల బిక్షపతి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా వేముల మల్లేశం, కోశాధికారిగా పూసాల రమేశ్, కార్యవర్గ సభ్యులుగా అనంతుల శ్రీనివాస్ బుర్ర శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో బండ గోపాల్, తుమ్మ రాములు, బండ తిరుపతి, మెరుగు వెంకటేశ్, గందె రాజు పాల్గొన్నారు.

నేడు మున్సిపల్ బడ్జెట్ సమావేశం
సుల్తానాబాద్: మున్సిపల్ బడ్జెట్ సమావేశం సోమవారం ఉదయం 11 గంటలకు మున్సిపల్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు కమిషనర్ వేణుమాధవ్ తెలిపారు. ఈ సమావేశానికి మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మి అధ్యక్షతన జరుగుతుందని, 2024–25 బడ్జెట్‌పై చర్చ జరుగుతుందని పేర్కొన్నారు.

హైటెన్షన్ టవర్స్ తొలగించండి సారూ

రామగుండం: కార్పొరేషన్ 22వ డివిజన్ పరిధిలోని అయోధ్యనగర్ కాలనీలో ప్రధాన రహదారి మధ్యలో వినియోగంలోలేని హైటెన్షన్ టవర్ లైన్ స్తంభాలతో కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏడాది క్రితం వరకు టవర్ లైన్‌కు విద్యుత్ తీగలు నివాస గృహాలపై నుంచి ఉండడంతో స్థానిక కార్పొరేటర్ కౌశిక లత ఎన్‌పీడీసీఎల్ ఉన్నతాధికారులతో సంప్రదించి తీగలను తొలగించారు. అదే సమయంలో టవర్ లైన్ స్తంభాలను సైతం తొలగిస్తామని అధికారులు పేర్కొన్నప్పటికీ ఆ దిశగా చర్యలు చేపట్ట లేదు. దీంతో వాహనదారులు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. వాహనాలు ప్రమాదాల బారిన పడుతున్నాయి. ఇటీవల ఓ కారు టవర్ లైన్ స్తంభానికి ఢీకొనడంతో బ్యానెట్ ధ్వంసమైంది. వెంటనే కార్పొరేటర్, ట్రాన్స్‌కో అధికారులు స్పందించి రాకపోకలకు కలుగుతున్న అంతరాయాన్ని నివారించాలని కాలనీవాసులు కోరుతున్నారు.


టవర్ లైన్ పోల్స్‌ను ఢీకొనడంతో ధ్వంసమైన కారు బ్యానెట్

నియోజకవర్గాన్ని దశలవారీగా అభివృద్ధి చేస్తా

సుల్తానాబాద్‌రూరల్: నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను దశలవారీగా అభివృద్ధిని చేస్తానని ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. సుల్తానాబాద్ మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులను ఆదివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో భాగంగా సీసీరోడ్లు, డ్రైనేజీలు, కమ్యూనిటీహాల్, ప్రభుత్వ భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, మహిళా భవనాలను దశలవారీగా పూర్తి చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం చేయూత ఇచ్చేలా చర్యలు చేపడుతుందని తెలిపారు. కార్యక్రమాల్లో ఎంపీటీసీలు పులి అనూష, శ్రీనివాస్, అనిత, తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి, ఎంపీడీవో దివ్యదర్శన్, పీఆర్ డీఈఈ, ఏఈ సతీశ్, మాజీ సర్పంచ్ బండారి రమేశ్, మాజీ ఎంపీటీసీ పులి వెంకటేశం, నాయకులు ప్రకాశ్ రావు, దమోదర్, రాములు, జానీ, తిరుపతి, శ్రీనివాస్, దర్శనాల రాజు, లక్ష్మయ్య, నాగరాజు, సంపత్, శంకర్, సతీశ్‌గౌడ్ ఉన్నారు.

గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు..
సాంబయ్యపల్లి ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.5లక్షల సీసీరోడ్డు, గొల్లపల్లి రూ.10లక్షలు, నారాయణరావుపల్లిలో రూ.5లక్షలు, ఐతరాజుపల్లి రూ.10లక్షలు, ఎస్‌డీఎఫ్ రూ.10లక్షలు, నర్సయ్యపల్లి రూ.20లక్షలతో జీపీ భవన నిర్మాణం, రూ.5లక్షలతో సీసీరోడ్డు, కాట్నపల్లి రూ.5లక్షలు, రేగడిమద్దికుంట రూ.10లక్షలతో చేపట్టిన పనులను ప్రారంభించగా, గర్రెపల్లి రూ.10లక్షలు డీఎంఎఫ్‌టీ రూ.5లక్షలు, కనుకుల రూ.10లక్షలు, ఎస్‌డీఎఫ్ రూ.5లక్షలతో సీసీరోడ్డు, రామునిపల్లి రూ.5లక్షలు, సీసీరోడ్డు నిర్మాణాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.


శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

ఆటో యూనియన్ అధ్యక్షుడిగా మల్లేశ్


ఎమ్మెల్యేను సన్మానిస్తున్న మల్లేశ్

గోదావరిఖని: రామగుండం కార్పొరేషన్ ఆటో యూనియన్ అధ్యక్షుడిగా కాంగ్రెస్ నాయకులు మడిపెల్లి మల్లేశ్ ఆదివారం ఎన్నికయ్యారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో జరిగిన కార్యక్రమంలో గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోని 39 అడ్డాలకు చెందిన అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా ఎమ్మెల్యే రాజ్‌ఠాగూర్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ప్రధాన కార్యదర్శిగా కండె కృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎండీ చోటు, అధికార ప్రతినిధిగా మాదాసు మనోహర్, కోశాధికారి మాటేటి రాజేశం, గౌరవ సలహాదారు కాల్వ లింగస్వామి, ఉప్పులేటి పర్వతాలు, బొంతల రాజేశ్, మహంకాళి స్వామి, దీటి బాలరాజు, సలహాదారులుగా గట్ల రమేశ్, ఆసిఫ్ పాషా, తిప్పారపు శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు.

మాజీ ఎమ్మెల్యేకు సదాశయ అభినందన పత్రం

కోల్‌సిటీ: రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ తండ్రి మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మతి చెందాడు. మరో ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించడానికి తండ్రి నేత్రాలను దానం చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆదివారం గోదావరిఖని తిలక్‌నగర్‌లో నేత్రదాత మల్లయ్య సంస్మరణ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యేను అభినందిస్తూ సదాశయ ఫౌండేషన్ ద్వారా అభినందన పత్రాన్ని సింగరేణి జీఎం చింతల శ్రీనివాస్ చేతుల మీదుగా ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టి.శ్రావణ్‌కుమార్ అందజేశారు. అపోహలు వీడి అందరూ నేత్రదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి ముందు మల్లయ్యకు రెండు నిమిషాలు మౌనం వహించి, ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా నేత్రదాత గొప్పతనం, నేత్రదానంపై కుటుంబం తీసుకున్న ఆదర్శ నిర్ణయంపై కళాకారులు పాడిన పాటలు అందరినీ ఆలోచింపజేశాయి. ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి లింగమూర్తి, ప్రతినిధులు చంద్రమౌళి, కే.ఎస్.వాసు, భీష్మాచారి, రాజమౌళి, దేవి లక్ష్మీనర్సయ్య, సుధాకర్‌రావు, వేణు, మల్లేశం, లయన్స్ క్లబ్ ప్రతినిధులు తానిపర్తి గోపాల్‌రావు, ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి శ్యామ్‌సుందర్ పాల్గొన్నారు.


అభినంద పత్రం అందజేస్తున్న సింగరేణి జీఎం, సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు

మృతురాలి కుటుంబానికి పరామర్శ


నివాళి అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని మంగపేట గ్రామంలో బుర్ర మల్లమ్మ వృద్ధాప్యంతో ఇటీవల మృతి చెందింది. మృతురాలు కుటుంబ సభ్యులను పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. ఎంపీపీ నూనేటి సంపత్, కూనారం ఎంపీటీసీ కొల్లూరి రమ రాయమల్లు, మల్యాల మాజీ సర్పంచు రవి ఉన్నారు.

కేకేనగర్‌ను సురక్షిత ప్రాంతానికి తరలించాలి

యైటింక్లయిన్‌కాలనీ: ఏఐటీయూసీ సింగరేణి సంస్థలో గుర్తింపు సంఘంగా విజయం సాధించిన సందర్భంగా ఏఐటీయూసీ సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్యను ఆదివారం రామగిరి మండలం వెంకట్రావుపల్లి మాజీ సర్పంచ్ బుర్ర ముత్యాలగౌడ్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణి ప్రభావిత గ్రామమైన వెంకట్రావుపల్లి కేకేనగర్‌ను సురక్షిత ప్రాంతానికి తరలించాలని విన్నవించారు. ఇళ్లపై బొగ్గు పెల్లలు పడి గోడలు బీటలు వారుతున్నాయని వివరించారు. సింగరేణి యాజమాన్యంతో మాట్లాడి వెంటనే కేకేనగర్ గ్రామాన్ని తరలించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.


పుష్పగుచ్ఛం ఇస్తున్న ముత్యాలగౌడ్

ఆత్మీయ సమ్మేళనానికి తరలిన గీత కార్మికులు


మంత్రిని సన్మానిస్తున్న సారయ్యగౌడ్

సుల్తానాబాద్/కాల్వశ్రీరాంపూర్/ఓదెల: కరీంనగర్‌లో జరిగిన ఆత్మీయ సమ్మేళనానికి జిల్లా నుంచి గౌడ సంఘం నాయకులు ఆదివారం తరలి వెళ్లారు. నియోజకవర్గంలోని పలువురు పలు వాహనాల్లో తరలి వెళ్లారు. గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోపగోని సారయ్యగౌడ్ ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌ను సన్మానించారు. మాజీ జెడ్పీటీసీ భాగ్యమ్మగౌడ్, జిల్లా నాయకులు పడాల అజయ్‌గౌడ్, వీరగోని రమేశ్‌గౌడ్, బైరి రవిగౌడ్, బైరి సంతోష్, మొలుగూరి అంజయ్యగౌడ్, అరుణ్‌గౌడ్, రవిగౌడ్, బుర్ర శ్రీనివాస్‌గౌడ్, విజయేందర్ గౌడ్, చంద్రయ్యగౌడ్, పర్శరాములుగౌడ్, రమేశ్ పాల్గొన్నారు.

ఎల్‌వోసీ అందజేత
రామగిరి: మండలంలోని కల్వచర్ల గ్రామానికి చెందిన రొడ్డ లక్ష్మికి రూ.2,50,000 విలువ గల ఎల్‌వోసీని ఆదివారం అందజేశారు. లక్ష్మి కిడ్నీ సమస్యకు సంబంధించి అనారోగ్యంతో బాధపడుతున్నట్లు రామంత్రి శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకెళ్లగా వైద్యఖర్చుల నిమిత్తం ఎల్‌వోసీ మంజూరు చేశారు.

ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడిగా మల్లేశం

పెద్దపల్లిరూరల్: ముదిరాజ్‌సంఘం జిల్లా అధ్యక్షుడిగా చాట్ల మల్లేశం ముదిరాజ్ నియమితులయ్యారు. పెద్దపల్లిలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో నియామక పత్రాన్ని రాష్ట్ర అధ్యక్షుడు చొప్పరి శంకర్ ముదిరాజ్ అందజేశారు. పెద్దపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన మల్లేశం ముదిరాజ్ సంఘ అభివృద్ధికి పాటుపడతాననే నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పగించినట్లు పేర్కొన్నారు. నాయకులు తీగల సదయ్య, సాయికృష్ణ, మహేందర్, సంతోష్, శ్రీకాంత్, రమేశ్ ఉన్నారు.


నియామక పత్రం అందిస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ ముదిరాజ్

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత

పాలకుర్తి: మండలంలోని జీడీనగర్‌కు చెందిన ఒల్లెపు ప్రభాకర్ పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను ఆదివారం బసంత్‌నగర్ రెండో ఎస్సై శివాణిరెడ్డి అందజేశారు. ప్రభాకర్ జనవరిలో తన సెల్‌ఫోన్‌ను అందుగులపల్లిలో పోగొట్టుకున్నాడు. పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయగా సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ప్రభాకర్ సెల్‌ఫోన్‌ను పోలీసులు గుర్తించి అతనికి అందజేశారు.



ఆలయ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరణ
ధర్మారం: మండలంలోని నందిమేడారంలోని అమరేశ్వరస్వామి ఆలయ కమిటీ నూతన చైర్మన్ చిప్ప మణిశర్మకు మాజీ చైర్మన్ నేరెళ్ల లచ్చయ్య శనివారం బాధ్యతలు అప్పగించారు. కాగా శివరాత్రి ఉత్సవాల సందర్భంగా నూతన చైర్మన్ మణిశర్మనే పూర్తి బాధ్యత తీసుకుని భక్తుల కోసం ఏర్పాట్లు చేశారు.

ఆలయాలకు పాలకవర్గం నియామకం

సుల్తానాబాద్: మున్సిపల్ పరిధిలోని ఆలయాలకు ధర్మకర్తల మండలి నియామకం కోసం ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ప్రతిపాదనలు పంపడంతో రాష్ట్ర దేవాదాయశాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్‌రావు ఉత్తర్వులు జారీ చేశారు. ఉత్తర్వుల కాపీని పాలకమండళ్లకు స్థానిక దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు అందజేశారు. సుల్తానాబాద్ శ్రీశివాలయం కమిటీ చైర్మన్‌గా అల్లెంకి సత్యనారాయణ, డైరెక్టర్లుగా చేపూరి రవీందర్ గౌడ్, దూడం లింగమూర్తి, గందె రాజు, న్యాతరి శ్రీలత, పూసాల శ్రీశంభు లింగేశ్వరస్వామి ఆలయం చైర్మన్‌గా వేగోళం శంకర్, డైరెక్టర్లుగా జూలూరి శ్రీనివాస్, కనుకుంట్ల ప్రమీల, పెగడ శ్యామ్ సుందర్, పిట్టల రమేశ్, శ్రీవేణుగోపాలస్వామి ఆలయం కమిటీ చైర్మన్‌గా పల్లా మురళి, డైరెక్టర్లుగా ఎలిగేటి రాజేశం, శ్రీదేవి, దుర్గయ్య, సుమన్, శ్రీపెరిగిద్ద హనుమాన్ ఆలయం కమిటీ చైర్మన్‌గా ఆకుల రామేశ్వర్‌రెడ్డి, డైరెక్టర్లు పోచమల్లు, శ్రీనివాస్, సాయిరాం, విమల, ట్రస్ట్‌బోర్డుల చైర్మన్లు, డైరెక్టర్ల నియామకానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

వ్యవసాయ కార్యాలయానికి దారేది?


ప్రగతినగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు ఎదుట ఉన్న టేలాలు

పెద్దపల్లిరూరల్: వ్యవసాయ శాఖకు చెందిన గిడ్డంగిని కూల్చి ఆ స్థలంలో ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు భవనాన్ని నిర్మించుకున్న పాలకులు ఏవో ఆఫీసుకు దారి లేకుండా చేశారు. ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు భవనం చుట్టూ ప్రహరీ నిర్మించుకోవడంతో పనుల నిమిత్తం మండల వ్యవసాయ అధికారి ఆఫీస్‌కు ఎలా వెళ్లాలో తెలియని పరిస్థితి నెలకొందని రైతులు వాపోతున్నారు. ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు ఎదుట టేలాలు ఉండడం, ఆఫీసు చుట్టూ ప్రహరీ నిర్మించడంతో మండల వ్యవసాయశాఖ కార్యాలయానికి చేరుకునేందుకు మార్గం కరువైంది. ముందున్న టేలాలను తొలగించి డ్రైనేజీపై బిల్ల వేస్తే నడిచేందుకైనా దారి దొరుకుతుందని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.


దారిలేని వ్యవసాయాధికారి కార్యాలయం

సావిత్రిబాయి పూలే వర్ధంతి


పెద్దపల్లిరూరల్: సీపీఎం ఆధ్వర్యంలో..


యైటింక్లయిన్‌కాలనీ: నివాళి అర్పిస్తున్న నాయకులు

పెద్దపల్లిరూరల్: తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే వర్ధంతి కార్యక్రమం ఆదివారం సీపీఎం కార్యాలయంలో నిర్వహించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి ముత్యంరావు, నాయకులు సీపెల్లి రవీందర్, శ్రావణ్, శివాజీ, నవీన్, సునీల్, బిట్టు రాజయ్య ఉన్నారు.

యైటింక్లయిన్‌కాలనీ: ఆర్జీ–2 ఏరియా యైటింక్లయిన్‌కాలనీలోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఆదివారం సావిత్రిబాయి పూలే వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఐ.కృష్ణ నాయకులతో కలిసి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు అశోక్, నరేశ్, బుచ్చమ్మ, పద్మ, శారద, రాజనర్సు, నిర్మల, గట్టయ్య, లక్ష్మి, లింగయ్య, ప్రేమ్‌కుమార్, రమేశ్, మేరీ, మధునమ్మ పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్: మండల కేంద్రంలో ఆదివారం సావిత్రిబాయి పూలే వర్ధంతి నిర్వహించారు. జెడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. మాల మహానాడు సంఘం రాష్ట్ర నాయకుడు మాదాసు సతీశ్, ముదిరాజ్ సంఘం నాయకుడు బంగారి రమేశ్, మాస్టిన్ సంఘం రాష్ట నాయకుడు చిన్నస్వామి, పందిల్ల మాజీ ఎంపీటీసీ దూపం సంపత్, నాయకులు దివాకర్, రాజేశం, మహేశ్, జగన్, సౌమ్య, జ్యోత్స్న, శ్రీకాంత్, లావణ్య, జమున, నిహారిక, రమ్య, రజ్జు, సురేశ్, పురం రాజు, దేశు ఈశ్వర్, శ్వేత, రాధిక పాల్గొన్నారు.

కమాన్‌పూర్: మండల కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సావిత్రిబాయి పూలే వర్ధంతి నిర్వహించారు.

నిబంధనల ప్రకారం రహదారి నిర్మించాలి

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని విసంపేట గొల్లవాడ నుంచి డంపింగ్ యార్డు వరకు సుమారు 12 ఫీట్ల వెడల్పుతో సీసీరోడ్డు నిర్మాణానికి అనుమతి లభించింది. సదరు రహదారికి ఇరువైపులా ముళ్ల పొదలు ఉన్నాయి. కాగా సంబంధిత నిర్మాణ కాంట్రాక్టరు ఇరువైపులా చదును చేయకుండానే రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు కసరత్తు చేస్తున్నట్లు గ్రామస్తులు పేర్కొంటున్నారు. ప్రజా సౌకర్యం నిమిత్తం ఒప్పందంలో పేర్కొన్న మాదిరిగా 12ఫీట్ల వెడల్పుతో సీసీ రహదారి ఏర్పాటుతో పాటు ఇరువైపులా రెండు ఫీట్ల వరకు మట్టితో చదును చేయాల్సి ఉంటుంది. ఫలితంగా ఎదురెదురుగా వచ్చే వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రయాణం సాఫీగా జరుగుతుంది. నిబంధనల ప్రకారం రహదారి నిర్మాణం చేపట్టాలని గ్రామప్రజలు కోరుతున్నారు.


సీసీరోడ్డు నిర్మాణానికి అనుమతి పొందిన దారి

పోచమ్మ కొలుపు, బొడ్రాయి ప్రతిష్ఠ నిర్వహణపై సమావేశం

కమాన్‌పూర్: మండలంలోని గుండారం గ్రామంలో నిర్వహించే బొడ్రాయి, పోచమ్మ కొలుపు ఉత్సవాలను నిర్వహించడానికి గ్రామ కులస్తుల పెద్దమనుస్సులతో పాటు ప్రజలు ఆదివారం సమావేశమయ్యారు. సమావేశంలో గ్రామానికి చెందిన కుల సంఘాల పెద్దలతో పాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న కులసంఘాల పెద్దలు

అతిథి గృహం అవస్థలు తీరేదెప్పుడో?

పెద్దపల్లిరూరల్: జిల్లా కేంద్రమైన పెద్దపల్లిలో ఆర్ అండ్‌బీ అతిథి గృహ భవనం నాలుగు సూట్లతో నిర్మాణం పూర్తయినా.. అవసరమైన ఫర్నీచర్ లేక అతిథులు అవస్థలు పడుతున్నారు. పెద్దపల్లిలో ఉన్న పాత గెస్ట్‌హౌస్ భవనాన్ని కూల్చి అదే స్థలంలో రూ.1.80కోట్లతో కొత్త భవనాన్ని నాలుగుసూట్లుగా నిర్మించారు. అయితే నిర్మించిన భవనంలో ఫర్నీచర్ ఏర్పాటు చేయకపోవడంతో ప్రజాప్రతినిధులు, అధికారులు ఇక్కడ ఆగినపుడు అవస్థలు పడాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. పాత గెస్ట్ హౌస్‌లో ఉన్న రెండు బెడ్లు, డైనింగ్ టేబుల్‌తో పాటు కొన్ని కుర్చీలే ఉన్నాయి. గెస్ట్‌హౌస్‌లో ఇటీవల అధికారులు రాత్రి బస చేయాల్సి రావడంతో వారికి వసతి సమకూర్చిన రెవెన్యూ అధికారులు బెడ్‌షీట్లు బయటి నుంచి తేవాల్సిన పరిస్థితి ఏర్పడింది. రూ.కోట్లు ఖర్చు పెట్టి భవనం నిర్మించిన అధికారులు రూ.వేలు ఖర్చుపెట్టి ఫర్నీచర్ సమకూర్చకపోవడం గమనార్హం. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి ఆర్అండ్‌బీ అతిథిగృహంలో అవసరమైన ఫర్నీచర్ సమకూర్చాలని పలువురు కోరుతున్నారు. అలాగే గెస్ట్‌హౌస్ ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి సుందరంగా ముస్తాబు చేయాలంటున్నారు.


పెద్దపల్లిలోని ఆర్అండ్‌బీ అతిథి గృహం

ప్రజలకు సేవ చేయడం అదృష్టం

సుల్తానాబాద్: ప్రజలకు నిరంతరం సేవ చేయడం అదృష్టంగా భావించాలని సకలకళావేదిక, శ్రీగౌత పరమేశ్వర సాహితి కల స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు దురపాక శ్రీధర్ అన్నారు. ఆదివారం కరీంనగర్‌లో ఫిలిం భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పట్టణానికి చెందిన యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షుడు తుమ్మ రాజ్‌కుమార్‌కు జై భారత్ అవార్డుతో పాటు స్వర్ణ కంకణాన్ని బహూకరించారు. రాజ్‌కుమార్ మాట్లాడుతూ 26ఏళ్లగా చేస్తున్న సేవకు సంస్థలు అవార్డు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. వైరాగ్యం ప్రభాకర్, వేణుగోపాలరావు, పిట్టల రవిబాబు, వీవీరెడ్డి హాజరయ్యారు.


సన్మానిస్తున్న నిర్వాహకులు శ్రీధర్